ఆపన్నుల పాల

ప|| ఆపన్నుల పాలి దైవమాతడే గతి తక్క |
ఏ ప్రొద్దును భజియించక నితరుడు మరి కలడా

|| చ|| నిరుపాధిక నిజ బంధుడు నిరతిశయానందుడు |
కరి వరదుడితడే కాక ఘనుడధికుడు కలడా

|| చ|| సంతత గుణ సంపన్నుడు సాధులకు బ్రసన్నుడు |
అంతర్యామితడే కాక అధికుడు మరి కలడా

|| చ|| పరమాత్ముడు పరమ పురుషుడు పరికింపగ గృపాలుడు |
తిరువేంకట విభుడే కాక దేవుడు మరి కలడా ||

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla